తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# Krishnaashtami

*Kavita: G. Venkateshwara Rao*
*Painting: Bhammidipati Kameswari*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

గొల్లభామలందరు సంబరపడుచు
నల్లనయ్యకొరకు వెదికె కొలనులోనంతా
మెల్లగ వనితల త్రప్పించుకొని
చెల్లి రాధనుచూడ పూదోటనుజేరె
శ్రీకృష్ణుడు

రానంతసేపు విరహముతో చూసిన రాధ
రాగానే కలహించుతు ఇట్లనియే
రాచలీలలన్నియూ పూర్తాయినవేమో
రాధాదేవి జ్ఞప్తికి వచ్చెనింత కాలమునకు?

నేడు గొల్లభామలందరూ ఎందుకనో
నాకై అతితీవ్రముగా వెదుకుచుండిరి
నారీమణుల కంటబడక మెల్లగ వచ్చుటకు

నాకింత సమయంబాయె ప్రేయసీ యనె
మోహనుండు

వాడిన ముఖంబు చిరునవ్వుతో వికశించి
వేణునాధుని గట్టిగ కౌగిలించుచుననియె
రాధ

వెర్రి కృష్ణా! ధ్యాసయంతయూ నాపై మలచి

విషయంబునే మరచితివా! ఏమి నా

భాగ్యంబు!

ఈ రోజు కృష్ణాష్టమి! నీ పుట్టిన రోజు!
ఈ గొల్లలకేగాదు, ఎల్లలోకములకూ

పండుగ రోజు!
ఈ శుభదినంబున నీ దర్శన భాగ్యమాయే

ఇంతకన్నా నందమేమి, పురుషోత్తమా, శ్రీ

కృష్ణా!



Post your comments on this article